క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల, విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని చెంజర్ల, ఈదుల గట్టెపల్లి, ఖాదర్‌గూడెం, పెద్దూర్‌పల్లి గ్రామాలకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నా మని చెంజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ ఎం. రమేష్ ప్రకటనలో తెలిపారు. నేషనల్ హైవే పనుల్లో భాగంగా ఉదయం 8.30 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకూ విద్యుత్ సరాఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు గమనిం చాలని కోరారు.

మృతుని కుటుంబానికి అర్థికసాయం


సాయం అందజేస్తున్న నిర్వాహకులు

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామా నికి చెందిన తాటికొండ రాజమొగిళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పీఎంకే ఫౌం డేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్‌గౌడ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్‌గౌడ్ మృతుడి కుటుంబానికి రూ.ఆరువేల ఆర్థిక సాయం అందజేశారు. కా ర్యక్రమంలో గిరవేన రాజయ్య యాదవ్, భిక్ష పతి, కొల్లూరి మురళి తదితరులున్నారు.

రైతులకు అందుబాటులో ఎరువుల విత్తనాలు

సైదాపూర్: మండల రైతులకు వానాకాలం సాగుకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు వ్యవసాయ సహకార సంఘాల్లో అందుబాటు లో ఉన్నాయని వెన్కెపల్లి సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి శుక్రవారం ప్రకటన లో తెలిపారు. విత్తనాలు అవసరమున్న రైతు లు భూమి పాసుబుక్కులు, ఆధార్‌కార్డు జిరాక్స్ పత్రాలతో సహకార సంఘంలో కొను గోలు చేయాలన్నారు.

'విత్తనాల కొరత లేదు'

హుజూరాబాద్: రాష్ట్రంలో విత్తనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవ సరం లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విత్తనాల కొరత రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పనిగట్టుకొని ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రైతులను తప్పుదారి పట్టించేలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మంత్రి పొన్నం ప్రభాక ర్, నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌లు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు.

జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

శంకరపట్నం: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐవై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ డిమాం డ్ చేశారు. గత ప్రభుత్వం జూనియర్ కాలేజీ ఏర్పాటును పట్టించుకోలేదని ఆరోపించారు. మండలానికి కాలేజీ మంజూరు చేయకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు.

అమరుల కుటుంబాలను ఆదుకోవాలి

జమ్మికుంట: రాష్ట్ర సాధనలో బలిదానాలు చేసుకున్న 1200 వందల అమరుల కుటుం బాలను ఆదుకోవాలని నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడి చినా వారి అమరుల కుటుంబాలకు న్యాయం జరుగలేదని ఆరోపించారు. జూన్ రెండున జరిగే దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర అధికార లోగోను మార్చడమే కాకుండా తెలం గాణ కోసం ప్రాణాలర్పించి వారి కుటుం బాలకు అండగా రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమంలో పాల్గొన్న వారిపై కేసులున్నాయని, కోర్టు చుట్టు తిరుగుతున్న ఉద్యమకారులందరిని ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు.

పత్తి విత్తనాల శాంపిల్స్ సేకరణ

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం బొమ్మ కల్‌లోని హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ల నుంచి శుక్ర వారం పత్తి విత్తనాల శాంపిల్స్‌ను మండల వ్యవసాయాధికారి బి.సత్యం సేకరించారు. బొమ్మకల్‌లోని హన్మాన్ ఆగ్రోస్‌లో శ్రీరాం బయోసీడ్ కంపెనీకి చెందిన జీహెచ్‌హెచ్029, వసంత్‌సీడ్ కంపెనీ ముద్ర విత్తనాలు, వానాశ్రీ అగ్రి సర్వీసెస్‌లో అజిత్ సీడ్స్ కంపెనీ ఏసీహెచ్ 900-2, మహికో సీడ్స్-ఎంఆర్‌సీ-7373 పత్తి విత్తనాల ప్యాకెట్లను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్ట ర్లను పరిశీలించి ఆయా కంపెనీల పత్తి విత్త నాల శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించినట్లు ఏవో తెలిపారు. ల్యాబ్ నుంచి పరీక్షా ఫలితాలు వచ్చిన అనంతరమే ఆయా కంపెనీల పత్తి విత్తనాలను డీలర్లకు సర ఫరా చేయాలని ఆయా సంస్థల యజమాను లకు సూచించారు.

పర్యవేక్షణ లేక పనిచేస్తలేవు

- దాతల సాయంతో ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు
- పనిచేయకపోవడంతో చోరీలు, ఇసుక అక్రమ రవాణా


జమ్మికుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద సీసీ కెమెరా


మడిపల్లిలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు (ఇన్‌సెట్లో) గ్రామంలో పని చేయని సీసీ కెమెరా

జమ్మికుంట: నేరాల నియంత్రణ కోసం సీసీ కెమె రాల ఏర్పాటు చేస్తున్నామని, ఒక్క సీసీ కెమెరా వం ద మంది పోలీసులతో సమానమని నిఘా నేత్రాల ఏర్పాటు సందర్భంలో పోలీసు అధికారులు తెలిపారు. కానీ పర్యవేక్షణ లోపంతో జమ్మికుంట పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల కూడళ్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదు. ప్రత్యేక పర్యవేక్షణ లేక కెమెరాలు రిపేర్లకు వస్తుండగా అక్రమ వ్యాపారులు బయట పడకుం డా ఉండటం కోసం తొలిగించినట్లు తెలుస్తోంది. సీసీ కెమెరాలతో చోరీలు, ఇసుక అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గుండెల్లో గుబులు రేపుతుందనేది వాస్తవం. ఏది ఏమైనా నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలకు మరమ్మతు చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

ఎక్కడెక్కడ ఏర్పాటు

జమ్మికుంట పట్టణంలో మెయిన్‌రోడ్డు, కోరపల్లి, మడిపల్లి, ఫ్లైఓవర్ బ్రిడ్జి, హుజూరాబాద్, వావిలాల, తాహసీల్దార్ కార్యాలయం, వీణవంక రోడ్లతోపాటు ముఖ్యమైన కూడళ్లు మండలంలోని అయా గ్రామాల కూడళ్లు, మెయిన్ రోడ్డుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారులు చొరవతో స్వచ్ఛందంగా పట్టణ వ్యాపార వాణిజ్య వేత్తలు, ప్రజలు, నాయకులు ఆర్థికసాయం చేశారు. నిఘా నేత్రాలు పని కొంతకాలం సాగింది. నేడు అవి పని చేయడం లేదు. మరికొన్ని ధ్వంసమ య్యాయి. సీసీ కెమెరాల పర్యవేక్షణ, పునర్‌వ్యవస్థీక రణ జరుగడంలేదు. పట్టణం, మండల పరిధిలో 90 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే వీటిలో పది కెమె రాలు మాత్రమే పని చేస్తున్నాయని సమాచారం .ఏడాదిగా సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో అనేక చోరీలు జరుగుతున్నాయి. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తున్నారు. అంతేకాకుండా ఇసుక మాఫీయా రెచ్చిపోతుంది. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నప్పటికీ పోలీసుల కదలికలు తెలుసుకుంటూ, పట్టణ శివారు, గ్రామాల మీదు జోరుగా ఇసుక రవాణా సాగిస్తున్నారు. ఇటీవల మండలంలోని మడిపల్లి గ్రామం వద్ద ఇసుక ట్రాక్టర్లు రేస్ తరహాలో అతివేగంగా వెళ్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇసుక అక్రమ రవాణాదారులు ముఠాగా ఏర్పడి ఇసుక రవాణా చేస్తున్నారనే ఆరోపణలకు పట్టుకున్న ట్రాక్టర్లను చెప్పకుండా తీసుకెళ్లడం, పలు కేసులు పెట్టి అక్ర మంగా రవాణా చేయడం వంటి సంఘటనలు జమ్మికుంటలో జరిగాయి. సీసీ కెమెరాల పని చేస్తే, ఎంతటి అక్రమాలకైనా అడ్డుకట్ట వేసే అవకాశం ఉంటుంది. కానీ లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదు. వీటి పనితీరుపై పోలీసులు దృష్టి సారించకపోడవంతోనే నిఘా వ్యవస్థ కొరవడిందని, పోలీసులు పనితీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నతాధికారుల దృ ష్టి సారించి ఇప్పటికైనా చర్యలు చేపట్టి అక్రమ ఇసుక రవాణా, చోరీలను అరికట్టాలని పట్టణ, మండల ప్రజలు కోరుతున్నారు.

పండ్లు పంపిణీ


పండ్లు అందజేస్తున్న హనుమాన్ స్వాములు

రామడుగు: మండలంలోని వెదిర జిల్లా పరిషత్ పాఠశాల వద్ద శుక్రవారం కొండగట్టుకు పాదయా త్రగా వెళ్తున్న హనుమాన్ మాల స్వాములకు వెదిర హనుమాన్ స్వాములు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వాములకు తాగునీరు అందజేశారు.

రాజన్న గోశాలకు పశుగ్రాసం అందజేత


గడ్డి అందజేస్తున్న రైతు కొలగాని గణేశ్

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెం దిన కొలగాని గణేశ్ శుక్రవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి గోశాలకు పశుగ్రాసం అంద జేశారు. ట్రాక్టర్‌లో వరి గడ్డి కట్టలను తీసుకొని ఆల యానికి తీసుకెళ్లాడు.

హుజూరాబాద్ కేంద్రంగా పీవీ జిల్లా ప్రకటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సాధన సమితి నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్ కేంద్రంగా పీవీ జిల్లాను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని జిల్లా సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. శుక్ర వారం మున్సిపల్‌పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ చైర్మన్ బీమోజు సదానందం మాట్లాడారు. గతంలో హుజూరాబాద్ పరిపాలన కేంద్రంగా ఉండేదని, చుట్టుపక్కల ఉన్న 14 మండ లాలను కలుపుకొని జిల్లాగా ప్రకటించాలని డిమాం డ్ చేశారు. 2016లో చేసిన జిల్లాల విభజన అశాస్త్రీ యంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేస్తున్న జిల్లాల పునర్విభజనపై చర్చలు జరుగుతున్న నేప థ్యంలో పీవీ నరసింహారావు పేరుతో హుజూ రాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలన్నారు. సమావేశం లో స్టీరింగ్ కమిటీ సభ్యులు రత్నం, సైదాపూర్ మాజీ ఎంపీపీ వెంకట్రాజం, నాయకులు రవీందర్, మొగిలయ్య, రాజన్న, రమేశ్, శేఖర్, ప్రభాకర్, సారయ్య, సమ్మయ్య, రాజేశ్వర్, మార్త రవీందర్, రాజలింగం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి పేదలకు పంపిణీ చేయాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న డీఎస్పీ కార్యకర్తలు

చిగురుమామిడి: చిగురుమామిడి శివారులోని పాం బండ వద్ద 840 సర్వే నంబర్‌లో 3.12 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని ఆ భూమిని నిరుపేద లకు పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల నరేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు శుక్రవారం తహసీల్దార్ ఈ. నరేందర్‌కు వినతిపత్రం అందించారు. రెవెన్యూ అధికారులు తక్షణం చర్యలు తీసుకోని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మండల ప్రచార కమిటీ బాధ్యులు జిల్లెల్ల సురేశ్, రమేశ్, నవీన్, నాగరాజు, సంతోష్, కొంకట హరీశ్ పలువురు ఉన్నారు.

భీమారావు సేవలు అభినందనీయం


దంపతులను సన్మానిస్తున్న అధ్యాపకులు

జమ్మికుంట: ఉత్తమ లైబ్రేరియన్‌గా ఎంతో మంది విద్యార్థులను మంచి పాఠకులుగా తీర్చిదిద్దిన భీమారావు సేవలు అభినందనీయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశేఖర్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్ గా సేవలు అందించి ఉద్యోగ విరమణను పుర స్కరించుకొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భీమారావు,పద్మ దంపతులను సన్మా నించారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలో ప్రణాళికలు, సూచనలు అందించార న్నారు. వైస్ ప్రిన్సిపల్ ఎడమ శ్రీనివాస్‌రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ డా. రామ్మోహన్‌రావు, తెలుగు అధ్యాపక లు ఈశ్వరయ్య, పీడీ సుజాత, బి. సువర్ణ, స్వరూప రాణి, ఎంబడ ఇ రవి, రవిప్రకాశ్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, మమత, సుధాకర్, ప్రశాంత్ ,సాయి, అరుణ్‌రాజు, కిరణ్, శ్రీనివాస్, నాన్ టీచింగ్ స్టాఫ్ తిరుపతి, రఘు, గౌరమ్మ, మహేందర్ కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అభివృద్ధిపై చర్చకు సిద్ధం'


మాట్లాడుతున్న నాయకులు

మానకొండూర్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుకడు జీవీ రామకృష్ణారావుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని బీఆర్ఎస్ యువ జన విభాగం మండల యూత్ అధ్యక్షుడు అడప శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనుకుం ట్ల అభిలాశ్ అన్నారు. మానకొండూర్‌లో శుక్ర వారం మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెర వేర్చేదాకా వదిలిపెట్టమని, సుడా చైర్మన్‌గా నిధులు తేలేదనడంపై మండి పడ్డారు. మానకొండూర్ చెరువు సుందరీకరణకు, సదాశివపల్లి నుంచి పోలీస్ స్టేషన్ సెంట్రల్ లైటింగ్, శ్మశాన వాటిక, మానకొండూర్ అంబేద్కర్ సంఘం నుంచి మహం కాళి టెంపుల వరకూ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసింది కనిపించడం లేదా అని అన్నారు. కవ్వంప ల్లి అనుచరుడు దళిత యువకుడిని నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని, అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని అన్నారు. కార్యక్రమంలో దండబోయిన శేఖర్, సాయవేని రాజు, పిట్టల శ్రీనివాస్, పిండి సందీప్, బి. శ్రీనివాస్, కాల్వల ప్రవీణ్, బొజ్జ శేఖర్, పిట్టల శ్రావన్, వన్నారం రమేష్, కర్న రాజేందర్, పాదం సందిప్, రాకప మధు, రమేశ్, సురేందర్, రాకేశ్, రాజు, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీవాణి

శంకరపట్నం: మండలంలోని కరీంపేట ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శుక్రవారం ఎంపీడీఓ శ్రీవాణి పరిశీలిం చారు. మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తిచే యాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వెంట ఎం ఈఓ నర్సింహారెడ్డి, ఏఈ తిరుపతి, కార్యదర్శి నర్సయ్య ఉన్నారు.

రాజిరెడ్డి సేవలు వేలకట్టలేనివి


రాజిరెడ్డిని సన్మానిస్తున్న హాకీ క్లబ్ సభ్యులు

హుజూరాబాద్: అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉం డాలన్న లక్ష్యంతో మైదానానికి వచ్చే ప్రతి వాకర్‌తో వ్యాయాయం చేయిస్తున్న పీఈటీ రాజిరెడ్డి సేవలు వేలకట్టలేనివని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌బం డ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో ఫిజికల్ డైరెక్టర్ రాజిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా మాట్లడుతూ.. పోలీస్ ఉద్యో గాలకు సన్నద్ధమయ్యే యువతకు ఆయన ఇచ్చిన సూచనలతో ఉద్యోగాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. అంకితభావంతో చేసే సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌గౌడ్, రమేష్, ముత్యం రాజు, వెంకట్‌రెడ్డి, తాళ్లపెల్లి రమేశ్‌గౌడ్,కే నరసింహారెడ్డి, పొడిశెట్టి వెంకటరాజం, రిటైర్డ్ టీచర్ వేల్పుల రత్నం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మతిన్, రాజేందర్, వేణు, సోమయ్య, రవీందర్ తదితరులు ఉన్నారు.

సమాజసేవకు అంకితం కావాలి


ఉద్యోగులతో ఇసాక్‌ఖాన్

చిగురుమామిడి: ఉద్యోగవిరమణ పొందినవారు సమాజ సేవకు అంకితం కావాలని ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ముదిమానిక్యం పం చాయతీ కార్యదర్శి ఎండీ ఇసాక్ ఖాన్ ఉద్యోగ విమ రణ సన్మానసభ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ ఉద్యోగికి పదవీవిరమణ తప్పదని, ప్రజల మన్నన పొందినప్పుడే జీవితం సార్థకం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీ డీఓ మధుసూదన్, సూపరింటండెంట్ ఖాజామొ యినొద్దీన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యద ర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతోనే క్రీడారంగంలో రాణింపు


సర్టిఫికెట్లను అందుకున్న క్రీడాకారులు, తదితరులు

హుజూరాబాద్: సరైన శిక్షణ తీసుకుంటేనే క్రీడా కారులు ఆటల్లో రాణిస్తారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నెల రోజుల పాటు హాకీ క్రీడాకారులకు ఇచ్చిన శిక్షణ శుక్రవారంతో ముగిసింది. హుజూరాబాద్ హాకీ క్రీడకు అడ్డాగా మారిందని, క్రీడలో రాణించి హుజూరాబాద్‌కు మంచి పేరును తీసుకరావాల న్నారు. అనంతరం శిక్షణ పొందిన బాలబాలికలకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. కోచ్, సీనియర్ క్రీడా కారులను అభినందించారు. కార్యక్రమంలో హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భూసారపు శంకర్, ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, కౌన్సిలర్ కబడ్డీ క్రీడాకారుడు తాళ్ల పల్లి శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

పాడె మోసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



వీణవంక: మండలంలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసారపు శ్యాంసన్(30) యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాళి అర్పించి అంతిమయాత్రలో పాడె మోశారు. శ్యాంసన్‌తో ఉన్న అనుభందాన్ని గుర్తు చేసుకుంటూ మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ నీల కుమా ర్, మాజీ ఉపసర్పంచ్ ఓరెం భానుచందర్ తదితర లు ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో రోగుల అవస్థలు



హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నీటికోసం రోగులు ఇబ్బందులు పడు తున్నారు. శుక్రవారం ఆసుపత్రి ట్యాంకులో నీరు లేకపోవడం వల్ల రోగులు, వారి కుటుంబీకులు ఆస్పత్రి బయట ఉన్న వాటర్ ప్లాంట్లకు వెళ్లి నీరు తెచ్చుకొని అవసరాలు తీర్చుకున్నారు. ఉదయం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ముందస్తు సమాచారం ప్రకటించినప్ప టికీ ఆసుపత్రిలో పనిచేసే అధికారులు, సిబ్బంది అశ్రద్ధతో ట్యాంకుల్లో నీరు నింప లేదని ఆరోపిం చారు. జనరేటర్ ఉన్నప్పటికీ సిబ్బంది వినియోగిం చడం లేదని రోగుల బంధువులు వాపోయారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్‌రెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా అందు బాటులోకి రాలేదు. రోగులపై ఆసుపత్రి ఉన్నతాధి కారులు శ్రద్ధ వహించాలని కోరుతున్నారు.

జూనియర్లకు ఆదర్శంగా నిలవాలి



మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ శంకర్

హుజూరాబాద్‌రూరల్: సీనియర్లు జూనియర్లకు ఆదర్శంగా నిలవాలని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులకు వీడ్కో లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కళాశాల జీవితం పూర్తి చేసుకొని వెళ్లే విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, విద్యార్థులు ఉద్యోగ సాధన లో సరైన వ్యూహాలు పాటిస్తే అద్భుత భవిష్యత్ ఉం టుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ.. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు కంప్యూటర్ రంగంలో వస్తున్న మార్పు లకు అనుగుణంగా కొత్త స్కిల్స్ నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్య క్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కల్లెం రవీంద్రబాబు, కార్యక్రమ అధ్యాపక సమన్వయకర్త లు ప్రదీప్, దీపక్ విద్యార్థులు ఉన్నారు.

విరిగిన కరెంట్ స్తంభం.. తప్పిన పెనుప్రమాదం

తిమ్మాపూర్: మండలంలోని గొల్లపల్లిలో లారీ డ్రైవర్ వీరంగం సృష్టించాడు. రాజీవ్ రహదారిపై వసూల్ చేసే టోల్ తప్పించుకొని వెళ్లేందుకు గొల్లపల్లి నుంచి గుండ్లపల్లి వెళ్తున్న క్రమంలో లారీ అదుపుతప్పి గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం విరిగి రోడ్డుపై పడటంతో తృటిలో పెను ప్రమాదం తప్పంది. మరోవైపు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో గ్రామంలోని ఇళ్లలోని టీవీలు, ఫ్రిడ్జిలు కాలిపో యాయి. దీంతో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు ఆందోళన చెందారు. రోడ్డు పైకి వచ్చి చూడటంతో కరెంట్ పోలు విరిగి ఉంది. ప్రమాదానికి కార ణమైన లారీని గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో డ్రైవర్ అప్రమత్తమై పరార య్యారు.లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. నిత్యం రాత్రి 100 లారీలు టోల్ తప్పించుకునేందుకు ఇలా గొల్లపల్లి మీదుగా వెళ్తున్నా టోల్ ప్లాజా సిబ్బంది పట్టించుకోడం లేదని వాపోయారు.